01ATP01F_01ATP01F.qxd 01-12-2025 PM 11:44 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 02 డిసెంబర్ 2025 పేజీలు : 04

ఢిల్లీ కి చేరుకున్న మంత్రి నారా లోకేష్

స్వాగతం పలికిన ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బి.కె.పార్థసారథి

అనంతపురం, డిసెంబరు (ప్రభాతవార్త బ్యూరో)

మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో జరిగిన నష్టాలపై సమగ్ర నివేదికను మంగళవారం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రులు అమిత్ షా , శివరాజ్ సింగ్ చౌహాన్ కి అందించడానికి సోమవారం ఢిల్లీకి చేరుకున్న విద్య-ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ,హోం మంత్రి అనితకు ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, తదితర ఎంపీలు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు , నా సహచర ఎంపీలు, టిడిపి సీనియర్ నేతలతో కలిసి మంత్రులను ఆహ్వానించడం సంతోషంగా అనిపించింది. అనంతరం పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా టీడీపీ ఎంపీలతో ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు అపూర్వ స్వాగతం

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమానికి వచ్చిన మంత్రి సవితకు అడుగడుగున పూల వర్షం కురిపించిన గ్రామస్తులు

- సాని పల్లి గ్రామంలో 37 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

పింఛన్‌ని పంపిణీ చేస్తున్న మంత్రి సవిత.

రొద్దం. డిసెంబర్ 1 ప్రభాత వార్త.

రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న అభివృద్ధి సంక్షేమం తో ఆంధ్ర రాష్ట్రం పరుగులు పెడుతూ ఉంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో రాష్ట్రానికి అనేక లక్షల కోట్లు పెట్టబడులు తెస్తూ హర్షలు రాష్ట్ర ప్రజల కోసం కష్టపడుతున్నా డని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సాని పల్లి గ్రామంలో పెన్షన్లు కార్య క్రమంలో తెలియజేయ డం జరిగింది ఈ సందర్భంగా సామి పల్లి గ్రామానికి వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు గ్రామస్తులు అడుగడుగున పూల వర్షం కురిపిస్తూ బాణా సంచ పేల్చితూ తప్పేట్లతో అపూర్వ స్వాగతం పలకడం జరిగింది గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి కష్టనష్టాలను తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు సమయానికి అందుతున్నాయి లేదా అని తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సాని పల్లి గ్రామంలో 37 లక్షల రూపాయల నిధులు వెచ్చించామని రాబోవు రోజుల్లో మరిన్ని నిధులతో గ్రామానికి అన్ని సౌకర్యాలు ఉండేలా రూపకల్పన చేస్తామని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అక్కడ ఇన్చార్జ్ సెక్రటరీ కృష్ణమూర్తి పై ఆగ్రహం వ్యక్తం చేసింది గ్రామాలలో ఎప్పటికప్పుడు నీటి సమస్య వీధిలైట్లు డ్రైనేజీ వ్యవస్థ పై ఉంచాలని లేకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు ట్రైలర్ ఆంజనేయులు వెంకటరామిరెడ్డి మారెప్ప అశ్వత్ నారాయణ యు నరసింహులు వీరాంజనేయులు ఈసీ హరీష్ అరుణ్ రెడ్డి రెడ్డి వారి మంజునాథ మహబూబ్ బాషా గ్రామస్తులు వెంకటేశు అశ్వత్ రెడ్డి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఆర్థిక ఇబ్బందులున్నా సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి..!

-రాయలసీమ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీయం ప్రత్యేక దృష్టి

-గత ప్రభుత్వాలకు భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులు పూర్తీకు చర్యలు

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

-ఉరవకొండ మండలం బూదగవిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన మంత్రి

ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటికి వెళ్లి లబ్దిదారుకు పంపిణీ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.43.75 లక్షలతో నిర్మించి జెడ్పీహెచ్ఎస్ భవనాలు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త

రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రతిరోజూ దినదిన గండంగా సాగుతున్న పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాలను సమతూకాల్లో ముందుకు తీసుకెళుతున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటించిన మంత్రి గ్రామంలో విస్తృతంగా పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకొని వాటిని పూర్తీ చేసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు దృష్టి పెట్టారన్నారు. ఇప్పటికే ఒకవైపు అమరావతి, పోలవరంతోపాటు అనేక అభివృద్ధిపనులుచేపట్టడంజరుగుతోందని, రాయల సీమ ప్రాజెక్టులు, ఇక్కడ వెనుకబడిన ప్రాంతాలు, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారన్నారు. సాధ్యమైనంత నిధులను సమీకరించుకొని అవసరమైనమేరకుకేంద్ర సాయా న్నితీసుకొని ఎంతోకాలంగా ఎదురుచూపులకే మిలి గిపోయిన ప్రాజెక్టులను పూర్తీచేయడానికి ప్రణాళిక ను రూపొందించుకోవడం జరుగుతోందన్నారు.

జెడ్పీహెచ్ఎస్ నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి:

గ్రామ పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్ఎంఎస్ఏ నిధులు 43.75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.పాఠశాలలో కలియతిరిగి సౌకర్యా లపై ఆరా తీశారు. అనంతరం పక్కనేగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యా భ్యాసం, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఇప్పుడు తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఒక్కోవిద్యార్థికి ఏడాది కి 90వేలు ఖర్చుచేస్తున్నామన్నారు. కమ్యూనికే షన్స్ స్కిల్స్ పెంపొందించుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని, ప్రణాళిక బద్దంగా చదివి విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రసిద్ధ చెందిన సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కార్యనిర్వ హణ అధికారి బి.విజయ్‌కుమార్, ఆలయ కమిటీ ఛైర్మెన్ ఛత్రగుడి చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌ డ్ తదితరులు మంత్రిపయ్యావులకేశవ్‌ను సన్మా నించి అర్చకులతో తీర్థప్రసాదాలు అందించారు.

ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి:

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాయలసీమ లోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రాజెక్టులలో ఒక గంప మన్ను తవ్వలేదని, ఒక మీటరు కాలువ తీయలేదన్నారు. హంద్రీనీవా గాలేరు-నగరి, కొట్టుకుపోయిన ప్రాజెక్టులు, దెబ్బతిన్న శ్రీశైలం ప్రాజెక్టు రిపేర్లు సైతం చేయలేదన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్లీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోవడం జరుగుతోంద న్నారు. ఇప్పటికే హంద్రీనీవా వెడల్పును ఒక దశ పూర్తీ చేసామని, ఇందులో రెండవ దశలో లైనింగ్ అంతా పూర్తీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కువ నీళ్ళను ఏరకంగా తీసుకురావాలని ఈ జిల్లా వాసిగా చూస్తున్నామన్నారు. వీటినన్నింటి తోపాటు రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, కోస్తాంధ్రలో ఉన్న డ్రైనేజీలపై ప్రభుత్వం దృష్టి పెట్టబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, డీఈఈ రమణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంఈవో ఈశ్వరప్ప, టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, కె.జె.కుళ్లాయప్ప, యర్రగుంట్ల వెంకటేష్, బోదపాటి గోవిందప్ప, ప్యారం కేశవానంద, గ్రామ మాజీ సర్పంచ్ సి.చిరంజీవి, జనసేన నాయకుడు గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

ప్రజల నుండి 437 అర్జీలు వచ్చాయి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 01 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 437 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లడానికి వీలు లేదన్నారు. గడువు తీరకముందే అర్జీలను పరిష్కరించాలని, నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోర్ట్ కేసులకు సంబంధించి సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మైన్స్ డిడి ఆదినారాయణ, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిసిఓ అరుణకుమారి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిటిసి వీర్రాజు, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణనాయక్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- వైసిపి పాలనలో అన్నదాతలు కన్నీళ్లు కార్చారు - కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు కళ్లలో ఆనందం చూస్తున్నాం - పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అమడగూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం అమడ గూరు మండలం చినగానిపల్లిలో నిర్వహించిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా 20 వేలు మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఒకొక్క రైతుకు 14 వేలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. వైసిపి పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. రైతులను గత ప్రభుత్వం ఆదుకోకపోవడంతో అన్నదాతలు కన్నీరు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలనలో రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయానికి డ్రిప్, స్ప్రింక్లర్లతో పాటు వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం రాయితీతో అందించి రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం నిలుస్తోందన్నారు. అంతకుముందు అమడగూరు మండలంలోని మహమ్మదాబాద్, కసముద్రం, సోలుకుంట్ల, బలకవారిపల్లి, ఆమడగూరు, చినగానిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి దృష్టికి తీసుకురావడంతో అక్కడే ఉన్న అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణం పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ మునియప్ప, వెలుగు ఏపిఎం భారతమ్మ, ఇఒఆర్‌డి రాజశేఖర్, వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆర్గానిక్ ఛైర్మన్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రామాంజులనాయుడు, మండల ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది ట్రాన్స్‌కో సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీ నాయకులు వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నంజప్ప, బోడెప్ప, గోవిందునాయుడు, రాజారెడ్డి, రామచంద్రరెడ్డి, నాగేందర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, రాజారెడ్డి, హైదరవలి, రమణారెడ్డి, భాస్కర్, ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర, ఎస్టి సెల్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌నాయక్, కృష్ణారెడ్డి, గ్యాస్ ఈశ్వర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, వల్లిపి కిష్టప్ప, పిఆర్ రమణ, శంకర్, రాజగోపాల్‌నాయుడు, కె.వి.రమణ, జైపాల్‌రెడ్డి, ఆవుల వెంకటేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి జనసేన పార్టీ పగ్గాలు తొట్ల గంగాధర్ కేనా..?

పుట్టపర్తి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పగ్గాలు ఆ పార్టీ యువ నాయకుడు తోట్ల గంగాధర్ కు అప్పగించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ఆ పార్టీ నేతల ద్వారా తెలియవస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం వ్యూహరచన గావిస్తున్నది. నియోజకవర్గంలో చురుకుగా పనిచేస్తూ, మంచి సంబంధాలు కలిగి ఉండి, పార్టీని అన్ని రకాలుగా బలోపేతం వేసే వ్యక్తిని ఇన్ ఛార్జ్ గా నియమించే పనిలో అధిష్టానం నిమగ్నమైనట్లు తెలుస్తున్నది. స్థానికంగా ఉంటూ ఎప్పటికప్పుడు అందరితో మమేకమై పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే నాయకత్వాన్ని నియమించేందుకు సమాచా లోచనలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అందులో భాగంగా పుట్టవర్తి నియోజకవర్గంలో అందరికీ సుపరిచితుడు, పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తున్న తొట్ల గంగాధ ర్ ను నియోజకవర్గ ఇన్చార్జ్ గా నియమిస్తే పార్టీ బలోపేతం అవుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆయనను పార్టీ ఇన్వార్ట్ గా నియమించే అవకాశాలుమెండుగా ఉన్నాయి. నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గం మేజర్ ఉండడంతో పాటు ఈయన సైతం అదే సామాజిక వర్గానికి చెందిన వాడు కావడం, ఆ సామాజిక వర్గంలో కీలకంగా వ్యవహరిస్తుండడంతో జనసేన పార్టీలో గంగాధర్ కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే పుట్టపర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులలో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో కీలక సమావేశం ఏర్పాటుచేసుకొని మండల వార్డుబూతు కమిటీల ను పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది. గ్రామస్థాయినుంచి పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థలకు సంసిద్ధం కావాలని పార్టీ నాయకులకు సూచించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశంలో ముఖ్య నాయకులందరూ తోట్లగంగాధర్ పేరును. పరిశీలించి ఇన్చార్జిగా ప్రకటించాలని కేంద్ర పార్టీ కార్యాలయానికి తెలిపినట్లు సమాచారం, తోట్ల గంగాధర్ ను ఇన్చార్జ్ గా ప్రకటిస్తే జనసేన పార్టీలో కొత్త ఉత్సాహంతో యువతరం పార్టీలో మరింత బాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలియజేసినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో తొట్ల గంగాధర్ పార్టీ పగ్గాలు చేపడితే ఇతర పార్టీల్లోన్ని నాయకులు కొందరు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించి పార్టీ ఉన్నతికి దోహదపడాలని ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలుస్తున్నది.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో తొట్ల గంగాధర్ (ఫైల్ఫోటో)

సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించిన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం, డిసెంబర్ 1, (ప్రభాత వార్త బ్యూరో)

సీనియర్ జర్నలిస్ట్ కాలువ వెంకటరమణ సోమవారం అకాల మృతి పై టిడిపి నేత, కళ్యాణ్ దుర్గం శాసనసభ్యుడు ఆమిలినేని సురేంద్రబాబు ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశాడు. జిల్లా సమస్యలపై స్పందిస్తూ సమాజ సేవకు ఎంతో కృషిచేసి అనారోగ్యంతో చనిపోవడం ఎంతో బాధాకరమని, తమ వంతు సాయంగా కాలువ వెంకటరమణ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రకటించారు. కాలువ వెంకటరమణ గతంలో వార్త, సూర్య తదితర పత్రికల్లో పని చేశాడని, నాకు కూడా మంచి మిత్రుడని ఆయన వెల్లడించారు.. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కాలువ వెంకటరమణ మృతి పై సంతాపం ప్రకటిస్తూ కాలువ కుటుంబ సభ్యులకు సానుభూతిని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రకటించారు . ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.. ఇదే సమయంలో కాలువ వెంకటరమణ కుటుంబ సభ్యుల గురించి ఎమ్మెల్యే సురేంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలువ వెంకటరమణ సతీమణి రాజేశ్వరి గృహిణి అని, కుమార్తె జాహ్నవి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతోందని, ఆ అమ్మాయి బాగా చదువుతోందని, మధ్య తరగతి కుటుంబం అని పాత్రికేయులు ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు..

మేనమామగా చేరదీసి... చిన్నారిని చెరిచిన మానవ మృగం...!

14ఏళ్ల బాలికను గర్భవతిని చేసిన మేనమామ నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు

ధర్మవరం, డిసెంబరు 1(ప్రభాతవార్త):

అభంశుభం తెలియని ఆ బాలికను పెంచిన చేతులే కాటేశాయి. 14 ఏళ్లపాటు పెంచుకున్న పెంపుడు తల్లి తమ్ముడే బాలిక గర్భవతిని చేశాడు. వరుసకు మేనమామ సాకేనరసింహా బాలికపై అత్యాచారానికి పాల్పడుతూ పైశాచిక ఆనందాన్ని పొందాడు. దీంతో బాలిక అరునెలల గర్భం దాల్చింది. దీంతో ఈ విషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. బాధితులు తెలిపిన వివరాలమేరకు.... పట్టణంలోని ఓ కాలనీకి చెందిన బార్య, భర్తలకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె ఉంది. 14 ఏళ్ల క్రితంచిత్తూరు జిల్లాబో యకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లిన దంపతులు అప్పుడే పుట్టిన ఆడశిశువు దొరకడంతో వారు తెచ్చుకుని పెంచుకున్నారు. దొరికిన పాపను సొంత కుమార్తెలా పెంచుకుంటూ 6వ తరగతి వరకు చదివించాడు. ప్రస్తుతం ఆ బాలికచదువు మానేసి ఇంట్లోనే ఉంటోంది.పెంచిన తండ్రి అనంతపురంలో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవిస్తూ అప్పుడప్పుడు ధర్మవరంకు వచ్చి కుటుంబసభ్యుల తోమాట్లాడి వెళ్లేవాడు. అయితే బాలికను చిన్నప్పటి నుంచి ఆడిస్తు పెంపుడు తల్లి రెండో తమ్ముడు సాకేనరసింహా ఎప్పుడూ పాపను ఆడిస్తూ ఉండేవాడు. అతనికి వివాహమై ముగ్గురుపిల్లలున్నారు. అక్క ఇంటికి సమీపంలోని కాలనీలోనే నివసిస్తున్నాడు. అక్క కూలిపనులకు వెళ్లిన సమయంలో మైనర్ బాలికను మేనమామ వరుస అయిన సాకే నరసింహ తన ఇంటి వద్ద చెత్త ఊడ్చేందుకు, ఇళ్లు శుభ్రం చేసేందుకురా అంటూ తన ఇంటికి తీసుకుని వెళ్లి బాలికపై ఆత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం బయట చెబితే చంపుతాని బెదిరించాడు. దీంతోమైనర్ బాలిక భయపడి ఎవరికి చెప్పలేదు. ఇదే సాకుగా బావించిన మేనమామ అక్క ఇంట్లో లేనప్పుడు బాలికపై అత్యాచారం చేయడంతోపాటు తన ఇంటిని శుభ్రంచేయాలంటూ పిలుచుకుని వెళ్లి ఇలా చాలా సార్లుబాలికపై అత్యాచారం చేశాడు. బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం తెలియని బాలికతన పెంపుడు తల్లికి చెప్పింది. ఐదునెలలుగా ఫిరాయడ్స్ రాలేదని కడుపులో నొప్పిగా ఉందని చెప్పడంతో దీంతో ఆమె రెండురోజుల క్రితం బాలికను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చి వైద్యులకు చూపించింది. బాలికను పరీక్షించిన వైద్యులు ఐదునెలల గర్భవతి అని చెప్పారు. పెంపుడుతల్లి బోరున విలపించింది. బాలికను మందలించి గర్భవతిని చేసింది ఎవరు అనినిలదీయగా మేనమామ సాకే నరసింహ అని బాలిక తెలిపింది. దీంతో పెంపుడు తల్లి వన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది. పోలీసులు బాలికను వైద్యపరీక్షలనిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రితో పాటు బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి పంపించి వైద్యం చేయించి రిపోర్టుసిద్ధం చేశారు. మైనర్ బాలిక గర్భం దాల్చడానికి కారకుడైన మేనమామ సాకే నరసింహాను పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదుచేసి విచారిస్తున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం కన్వీనర్ శ్రీరాములు

వితంతువులకు రూ. 4000 చేయూత

బుడిమేపల్లిలో ఉప్పర లక్ష్మక్కకు పింఛన్ అందజేత

బ్రహ్మసముద్రం డిసెంబరు 01 ప్రభాతవార్త

పెన్షన్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. దీనిలో భాగంగా, పింఛన్ల మొత్తాన్ని పెంచడమే కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పంపిణీ చేస్తున్నారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు, బ్రహ్మసముద్రం మండలంలోని బుడిమేపల్లి గ్రామానికి చెందిన వితంతువు ఉప్పర లక్ష్మక్కకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 4,000/ పింఛన్‌ను పంపిణీ చేశారు. టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సోమవారం లక్ష్మక్క ఇంటికి వెళ్లి, ఆమెకు నూతన పింఛన్ మొత్తాన్ని అందజేసి, టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమమే మా లక్ష్యం శ్రీరాములు ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు పెరిగిన పింఛన్ మొత్తాలు వారి జీవితాలకు పెద్ద ఆసరాగా నిలుస్తున్నాయి. ఎమ్మెల్యే సురేంద్ర బాబు నియోజకవర్గంలో ఏ ఒక్క అర్హుడికి కూడా సంక్షేమ ఫలాలు అందకుండా పోకూడదని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు అని తెలిపారు. రూ 4,000 పింఛన్ అందుకున్న లక్ష్మక్క, తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే సురేంద్ర బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానం పరబ్రహ్మస్వరూపం అధ్యక్షులు నాగభూషణం

కనేకల్లు డిసెంబర్ 01 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా డిసెంబర్ ఒకటవ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆలయ అధ్యక్షులు నాగభూషణం సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించినట్లు అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ పంచామృతాభిషేకం మంత్రపుష్పం తదితల పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించినట్లు వారు తెలిపారు. 10116 చందా రూపంలో శాశ్వత చెందాలు ఇచ్చిన ఈరోజు దాతలు అవ్వ తిమ్మప్ప గురుస్వామి నాగప్ప గురుస్వామి నిర్వహించారు. ఇతర జిల్లాల నుండి కనేకలకు వచ్చు ఏ మాల వేసిన దీక్షాపరులైన కనేకల్లు చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేటి నుండి 41 రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాని కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చునన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగభూషణం మరియు సుబ్రహ్మణ్యం అన్నదాన సమితి ట్రెజరర్ ఎల్ఐసి ఉపాధ్యక్షులు జయరాం నరసింహులు మల్లికార్జున గోపాల్ శివ మాస్టర్ హోటల్ శివ సోమశేఖర్ రెడ్డి స్వాములు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ చైర్మన్ పట్టణ సీఐ

రాయదుర్గం రూరల్ డిసెంబరు 01 ప్రభాతవార్త

పట్టణంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం లలో ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రజలు విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి సోమవారం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోరాళ్ల శిల్ప పట్టణ సిఐ జయనాయక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఉదయం పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి వినాయక సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించి, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ పోరాడ శిల్ప మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అమలయ్యేందుకు పట్టణ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. సిఐ జయ నాయక్ మాట్లాడుతూ పోలీసు విభాగం తరపున భద్రత ఏర్పాట్లు ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ దివాకర్ రెడ్డి చైర్మన్ పోరాళ్ల శిల్ప సిఐ జయ జయ నాయక్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ జ్ఞానసుధ డాక్టర్ అజహార్ మాస్ ఎడ్యుకేషన్ అకౌంటెంట్ లోకేష్ ఐసిడిఎస్ పద్మావతి కౌన్సిలర్లు కృష్ణమూర్తి శారదా దేవి మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలలో రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలి ఏడిఏ యల్లప్ప

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబరు 1 ప్రభాతవార్త

ఎరువుల దుకాణంలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం ప్రాంతంలోని రైతులు ముఖ్యంగా తమ పంట పొలాలకు ఎరువులు పురుగుమందులు ఏదేని కొన్నప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని స్థానిక ఏడిఏ యల్లప్ప మండల వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ లు పేర్కొన్నారు వారిద్దరూ నియోజకవర్గ కేంద్రం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎరువుల దుకాణాలలో తనిఖీలను సోమవారం చేపట్టారు పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణం తనిఖీ చేయగా వివిధ కంపెనీలకు చెందిన ఎరువులు మొత్తం వాటి విలువ రెండు లక్షల 16 వేల రూపాయలు సంబంధించి బుక్ ఆఫ్ మెయింటెనెన్స్ సరిగా చేయకపోవడం అలాగే బిల్స్ మీద రైతులు సంతకాలు లేకపోవడం వివిధ కంపెనీలకు చెందిన అనుమతి పత్రాలు లేకపోవడం మొత్తం సరుకును శాఖపరమైన చర్యలకు జప్తు చేసారు. రైతులు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసే ప్రతి విత్తనాలకు మందులకు రసీదులు తప్పనిసరిగా పొందాలని దుకాణదారుడు ఇచ్చిన మందులలో కానీ రసీదుల్లో గాని ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే వెంటనే స్థానిక వ్యవసాయ కార్యాలయ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యకు పేద విద్యార్థులను దూరం చేయొద్దు

హిందూపురం టౌన్ డిసెంబర్ 01 ప్రభాతవార్త

కోటి సంతకాల సేకరణలో మనోజ్ (మింటు) తదితరులు

వైద్య విద్యకు పేద విద్యార్థులను దూరం చేయకండి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్ ఆర్సిపి యువజన విభాగం నాయకుడు మనోజ్ (మింటూ) కోరారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం హిందూపురంలోని నర్సింగ్ కళాశాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మింటు మాట్లాడుతూ వైద్య విద్య కోసం కోట్ల రూపాయలు ఫీజులు చెల్లించాలని పేద విద్యార్థుల చదువు కోసం గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మెడికల్ కళాశాలలు నిర్మిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని ప్రైవేటీకరణ చేస్తూ నిర్ణయం తీసుకోవడం బాధాకరమని అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటుకరణ వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బినామీలకు మెడికల్ కళాశాలలను అప్పజెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఈ సరైన చర్య కాదంటూ తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు కదిరిష్, ఎస్సీ సెల్ శ్రీరాములు, బెన్నీ, సుమన్, బాలరాజు, సొరబ్, హనొక్, సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేకువ జామునే పింఛన్లు పంపిణి

డి.హిరేహాళ్ డిసెంబరు 1 ప్రభాతవార్త

ఓబులాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో దాస్ నాయక్

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు వేకువజామునే ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. సోమవారం మండల పరిధిలోని ఓబులాపురంలో ఎంపీడీవో దాస్ నాయక్ తెదేపా గ్రామ అధ్యక్షుడు తాయప్ప, సచివాలయ సిబ్బందితో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయగా రాష్ట్ర ఆర్యవైశ్యులు కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు మండల కేంద్రంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా మండల కన్వీనర్ బాటిల్ మోహన్ రెడ్డి తన స్వగ్రామం కాదులూరులో పింఛన్లు పంపిణీ చేయగా దొడగట్టలో తెదేపా నాయకుడు రామాంజనేయులు పింఛన్లు పంపిణీ చేయగా, మండల కేంద్రంలో తేదాబా మాజీ మండల కన్వీనర్ మాకాశి వెంకటేశులు,తెదేపా నాయకులు శ్రీరాములు, బీరగొండ తిప్పేస్వామి, సెట్రరు విజయ్ తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని 16 పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తో కలిసి తెదేపా నాయకులు వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 5095 పింఛన్దారులు ఉండగా 4876 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మిగిలిన పింఛన్దారులకు మంగళవారం పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో చెప్పారు.

జోనల్ లెవెల్‌లో వేదిక్ మ్యాథ్స్, అబాకస్ పోటీలలో ప్రతిభచాటిన విద్యార్థులు

గెలుపొందిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

బెళుగుప్ప, డిసెంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన "విశ్వం ఎడ్యుటెక్" వారి ఆధ్వర్యంలో జోనల్ లెవెల్‌లో వేదిక్ మ్యాథ్స్, అబాకస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు దాదాపుగా జిల్లా స్థాయిలో 60కు పైగా పాఠశాలల నుంచి 1200 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల బి.సంతోష్ (ఫస్ట్ క్లాస్) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ చాంపియన్ అవార్డును, కె.ఆదిత్య చంద్రారెడ్డి (ఫస్ట్ క్లాస్) బెస్ట్ పరా ఫ్రైమర్ అవార్డును సెకండ్ ర్యాంక్‌ను గెలుచుకోగా, బి.జ్ఞానేశ్వర సెకండ్ క్లాస్ రైసింగ్ థర్డ్ ర్యాంక్ అవార్డులను సాధించి రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక అయ్యారు. అలాగే ఈ జిల్లా స్థాయి పోటీలకు పాఠశాల తరపున పాల్గొన్న 30 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను అందించడం జరిగింది. ఇందులోభాగంగా పాఠశాలకరస్పాండెంట్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయురాలు సుమా మేడం గారు ఇతర అధ్యాపక బృందం విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందించి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ

గుడిబండ డిసెంబర్ 1 ప్రభాతవార్త

గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ

మండల పరిధిలోని తాళ్ళకెర పంచాయతీ సర్పంచ్ రంగస్వామి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ పలమనేరు తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ రంగస్వామి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, సీనియర్ పాత్రికేయులు బిహెచ్ రాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, క్రిష్ణప్ప, నాగేష్, శివకుమార్, రమేష్,హనుమంత రాయప్ప తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఓ తాలూక ఎన్నికల షెడ్యుల్ విడుదల

జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్

పుట్టపర్తి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

లింగ రామ్మోహన్

ఏపీ ఎజిఒ సంఘము శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని ఏడు తాలూకా యూనిట్ ఎన్నికలు డిసెంబర్ నెలలో నిర్వహిస్తున్నట్లు సత్య సాయి జిల్లా అధ్యక్షులు లింగా రామమోహన్ తెలియజేశారు. ఈ ఎన్నికలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు కాలపరిమితి ముగిసినందున ఈ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 5 వ తేదీన పుట్టపర్తి తాలూకా యూనిట్, 6వ తేదీన చెన్నేకొత్తపల్లి తాలూకా యూనిట్ , 9 తేదీన ధర్మవరం తాలూకా యూనిట్, 10వ తేదీన పెనుగొండ తాలూకా యూనిట్, 11వ తేదీన హిందూపురం మరియు మడకశిర తాలూలా యూనిట్, 12 వ తేదీన కదిరి తాలూకా యూనిట్ ఎన్నికలు తాలూకా కేంద్రలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తిగల ఉద్యోగులు హాజరైన ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జర్నలిస్ట్ రమణకు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న పాత్రికేయులు, నాయకులు

హిందూపురం డిసెంబరు 1 ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ తీవ్ర అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున అనంతపురంలో మృతి చెందగా భౌతికకాయాన్ని హిందూపురానికి తీసుకొచ్చారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో సోదరుడు రఘు నివాసానికి వివిధ పార్టీల నాయకులు మీడియా ప్రతినిధులు తరలివచ్చి రమణ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో వార్త కథనాలతో రమణ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎప్పుడు అందరితో సరదాగా ఉండే రమణ అందరి ని వీడి వెళ్లిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వార్త స్టాఫ్ రిపోర్టర్ జె.ప్రకాష్, సీనియర్ పాత్రికేయులు సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, సురేష్ రెడ్డి, గిరీ, గంగప్ప, మురళి తదితరులు ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, నాయకులు అమర్నాథ్, సురేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ

కంబదూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

కేసుల వివరాలను తెలుసుకుంటున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సోమవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి , కేసుల పురోగతికి సంబంధించిన విషయాలను ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అక్రమ మద్యం విక్రయిస్తూ రవాణా చేసే వారిపై నిఘా ఉంచి దాడులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితర సిబ్బంది ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్

గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలను పెన్షన్ల ద్వారా పంపిణీ చేసి వారి సంక్షేమానికి కృషి చేస్తోందని టిడిపి జిల్లా అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. గుత్తి పట్టణంలోని 13, 15, 22, వార్డులలో సోమవారం ఇంటింటా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 నెలల్లోనే 50,763 వేల కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ప్రభుత్వం అందజేసిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఇంటింటా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఆయా కార్యక్రమాలల్లో మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, టిడిపి నాయకులు చికెన్ శీనా, సుంకన్న, సుధాకర్‌నాయుడు, సుధాకర్, ఎస్ఎం బాష, పిల్లెల్లి కృష్ణ శివ, రంగస్వామి, కుల్లాయప్ప, పవన్, దేవేంద్ర, నిజాం, చాంద్‌బాషా, వీరన్నగౌడ్, వాల్మీకి రాము, రాహుల్, రామంజిఆచారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పశువుల దాణా పంపిణీ

పశువుల దాణా పంపిణీ చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చిలమత్తూరు గ్రామ పంచాయతీ రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కన్వీనర్లు శ్రీనివాస్, ప్రవీణ్, డాక్టర్ గాయత్రి చేతులమీదుగా రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరీశంకర్, అశ్వర్థప్ప, ముద్దన్న, భాస్కర్, సాగునీటి సంఘం అధ్యక్షులు విశ్వనాథ్‌రెడ్డి, చంద్రమోహన్, బీజేపీ జయచంద్ర, రామాంజి, మంజునాథ్, రాజశేఖర్, నాగరాజు, రఫీ, రహంతుల్లా, శ్రీరాములు, నరసింహులు, ఆదినారాయణప్ప, పశువైద్యశాల ఉద్యోగులు సురేష్, తదితర కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ధ్వజారోహణ కార్యక్రమంలో అనంతరాజు

మడకశిర డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ధ్వజారోహణ చేస్తున్న అనంతరాజు

మడకశిర మండల పరిధి లోని భక్తరపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి జిల్లెడగుంట గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమవారం గరుడోత్సవం నిర్వహించి పూజా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోళ్ళ జడ్పిటిసి, మడకశిర నియోజక వర్గం కుంచటిగ వక్కలిగ సంఘం అధ్యక్షుడు బి.అనంతరాజు దంపతుల ఆధ్వర్యంలో గరుడోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొమ్మరట్టీ రామాంజినప్ప సర్పంచ్ కర్రి రవికుమార్, బోర్ వెల్ ఏజంట్ తిమ్మప్ప, మాజీ మార్కెట్ యార్డ్ హనుమంతు, సోషల్ మీడియా మాజేగౌడు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసాపింఛన్లు పంపిణీ

గుమ్మఘట్ట డిసెంబర్ 01 ప్రభాతవార్త

పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల కన్వీనర్ కాలువ సన్నన్న

ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, సోమవారం మండల కేంద్రంలో కలుగోడు గ్రామంలో మరియు కూటమి నాయకులు అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. మరియు రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి మనసుతో ఒకటవ తేదీఉదయం 7 గంటలకే పింఛన్లు పంపిణీ చేయడం గొప్ప విషయమని. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

నేడు ఆయకట్టుదారుల సమావేశం

గుమ్మఘట్ట డిసెంబర్ 01 ప్రభాత వార్త

మండల పరిధిలోని భైరవానితిప్ప ప్రాజెక్టు వరద నీరు వచ్చి చేరడంతో ప్రస్తుతం 1655 అడుగుల రెండు టిఎంసి ల సామార్థ్యాన్ని కలిగిఉంది ప్రాజెక్టు పూర్తి గా నీరు ఉండటంతో రొటేషన్ పద్ధతిలో ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల కింద ఆయాకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగుతుంది కాబట్టి కుడి ఎడమ కాలువలు ఆయా కట్టు రైతులు భైరవాని తిప్ప ప్రాజెక్టు దగ్గర ఇన్స్పెక్షన్ బంగ్లా లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జలవనరుల శాఖ డీఈ గీతలక్ష్మి తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక పెనుకొండ బాబయ్య స్వామి ఉరుసు

- నేడు బాబయ్యస్వామి గంధం పూజ - బుధవారం ఉరుసురు మహోత్సవం

- హాజరుకానున్న ప్రజా ప్రతినిధులు ముఖ్య అధికారులు



శ్రీ బాబయ్య స్వామి దర్గా , బాబయ్య స్వామి సమాధి , పీఠాధిపతులు

పెనుకొండ డిసెంబర్ 1(ప్రభాతవార్త)

దక్షిణ భారతదేశంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన పెనుకొండ శ్రీ బాబయ్య స్వామి 753 ఉరుసు మహోత్సవం భక్తిశ్రద్ధలతో నేడు గంధం పూజ, బుధవారం ఉరుసు మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు బాబయ్య స్వామి దర్గా వంశపారంపర్య పీఠాధిపతి కే ఎస్ ఎస్ బి సలావుద్దీన్ హైసైని సాహెబ్, మాజీ పీఠాధిపతి కే ఎస్ ఎస్ బితాజ్ బాబా తెలిపారు, నేటి రాత్రి 9 గంటలకు సదర్ నసీన్ వారి ఆధ్వర్యంలో 38వ జాతీయ సమైక్యత సెమినార్ జరుగుతుందని వారు తెలిపారు. శ్రీబాబయ్య స్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఘట్టమైన గంధం పూజ ఈ రోజు రాత్రి రెండు గంటలకు జరుగుతుందని, పూల చాదర్ తో పవిత్ర గంధం ను చందన్ మహల్ నుంచి పీఠాధిపతి కే ఎస్ ఎస్ బి సలావుద్దీన్ సాహెబ్ భక్తి శ్రద్ధలతో తీసుకువెళ్లి బాబయ్య స్వామి వారికి సమర్పిస్తారు. పక్కీర్లు భక్తి పరవశంతో బాబయ్య స్వామిని కీర్తిస్తూ తమ గానంతో ముందు నడవగా గంధం తీసుకువెళ్లే ఈమహత్తర కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అధికారులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. మతసామరస్యంతో నిర్వహించే ఉరుసు కార్యక్రమాలు 21112025 న ప్రారంభమై 12122026 తేదీన ముగుస్తాయని వారు తెలిపారు. బాబయ్యస్వామి చరిత్ర వివరాల్లోకి వెళితే హజరత్ సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ హుసేని సహవర్ది ఉరుఫ్ బాబయ్యస్వామి ఇరాన్ దేశంలో సీస్తాను పట్టణమున జన్మించిన చక్రవర్తి, మంచి పరిపాలన దక్షులుగా ఉంటూ ఒకరోజు సమావేశంలో దేశానికి సంబంధించి కీలకమైన అంశాలు చర్చిస్తుండగా ఆ సందర్భంలో జరిగిన ఓ ముఖ్యమైన సంఘటన ఆధారంగా చక్రవర్తి మనసు అటువైపు మళ్లింది దేశానికి సంబంధించిన కీలకమైన చర్చ జరుగుతున్న సమయంలో మనసు పక్కకు వెళ్లడంతో చక్రవర్తి తీవ్ర మనస్థాపానికి గురై రాజ్య పరిపాలన విరక్తుడై దైవ స్వరూపము నిరూపించుటకు గురు శ్రేస్టుని వివిధ దేశములలో వెతుకుతూ అనేక దేశములో తిరిగి చివరకు తిరుచినాపల్లి చేరుకుని ఆచట హజరత్ తబ్లె ఆలం బాద్ షాహ్ నత్తర్ ఔలియా (ర.అ) వారిని గురువుగా పొందారు. గురువు నుంచి పొందిన సందేశం మతాలు వేరైనా దేవుడు ఒక్కడే అనే హితబోధ సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ మనసును ఎంతగానో

భాతరదేశంలో జరుపుకునే అనేక వేడుకల్లో గీతా జయంతి ఒకటి

- శ్రీ సరస్వతీ విద్యామందిరంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

.భగవద్గీత సారాంశాన్ని వివరిస్తున్న లీలా మనోహర్.

పామిడి,
డిసెంబర్ 01 ప్రభాతవార్త

భారతదేశంలో జరుపుకునే అనేక వేడుకల్లో భగవద్గీత జన్మ దినమైన గీతా జయంతి ఒకటి అని శ్రీ సరస్వతీ విద్యా మందిరం ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసన్, కమిటీ నిర్వాహకులు బి.వి. రత్నమయ్య, నాగూర్ విశ్వనాథ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు లీలా మనోహర్ పేర్కొన్నారు. పట్టణం లోని శ్రీ సరస్వతీ విద్యామందిరం నందు సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షాత్తు కృష్ణభగవానుడు బోధించిన జ్ఞానము భగవద్గీత అని ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాల్లో ఒకటిగా నిలుస్తుందని ఇందులో వేద, వేదాంత, యోగ విశేషాలు ఉన్నాయన్నారు. భగవద్గీతను తరుచుగా 'గీత' అనే సంక్షిప్త నామంతో పిలు స్తారని దీనిని 'గీతోపనిషత్తు' అని కూడా అంటారని తెలిపారు. మనుషులను మానవత్వం కలిసిగి మంచి మార్గంలో భగవద్గీత నడిపిస్తుందని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిశబ్దాన్ని చేదిద్దాం.. హెచ్ఐవిని నిర్మూలిద్దాం - ఎన్ఎస్ఎస్ వాలంటరీల ర్యాలీ

పామిడి,
డిసెంబర్ 01 ప్రభాతవార్త

నిశబ్దాన్ని చేదిద్దాం.. హెచ్ఐవిపై చర్చిస్తూ వ్యాధి నిర్మూలనకు మనందరం బాధ్యతగా ముందుకు సాగుదామని ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమ వారం ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈసం దర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహణ లేకపోవటం కారణంగా అనేకమంది జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. యువతా మేలుకో.. హెచ్ఐవి గురించి తెలుసుకో.. ఎయిడ్స్ వ్యాధిని దూరం పెడుదాం.. వ్యాధి గ్రస్థులను ఆధరిద్దాం.. అవగాహణ ఉన్నా ఆచరణ లేకుంటే హెచ్ఐవి సోకుతుందన్నా.. హెచ్ఐవి ఉందని భయ పడకన్నా.. ఏటిఆర్‌లో మందులు దొరుకుతాయన్నా.. రక్తదానం చేయండి.. హెచ్ఐవిని నివారించండంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్ర మంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో హమాలి పంచాయితీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిఐటియూ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

బుక్కరాయసముద్రం,
డిశంబర్ 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో హమాలి,పంచాయితీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్ కార్యాల యం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతు సంఘం జిల్లా నాయకులు శివారెడ్డి ,రైతు సంఘం జిల్లా నాయ కులు కుళ్ళాయప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లడు తూ పంచాయితీ కార్మికులు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేస్తూంటారు. హమాలి కార్మికులు ఎంతో కష్టపడి మూటలు మోసు కుంటూ జీవిస్తూం టారు,ఆటో కార్మికులు నిత్యం రోడ్లపై ఆటో నడుపు కుంటూ ఉం టారు. ఇలాంటి కార్మికులకు ఇల్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పంచాయితీ కార్మికులకు నెలనెల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివప్రసాద్, సిఐటియు మండల నాయకులు నాగేంద్ర,తో పాటు ఆటో యూని యన్‌నాయ కులు రాఘవరెడ్డి,చిరంజీవి, కొండ, పోతలయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పుల్లయ్యరైతు సంఘం జిల్లా నాయకులు సంజీవరెడ్డి,గ్రామ పంచాయితీ యూనియన్ మం డల నాయకులు సుబ్రహ్మణ్యం, ఎర్రినాగప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ దారులకు సకాలంలో పింఛన్ పంపిణీ చేశాం. కందుకూరు గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, టీడీపీ నాయకులు.

పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 01 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీ లోని పెన్షన్ దారులకు అందరికీ సకాలంలో పింఛన్లు పంపిణీ చేశామని కందుకూరు గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారులకు అందిస్తున్న పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలని రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయతీలోని పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది పింఛన్లను సకాల లో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దన్న,రమేష్, గోపాల్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అనంత చంద్రారెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలి. రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బి, ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి.

అనంత చంద్రారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

అనంతపురం రూరల్,
డిసెంబర్ 01 ప్రభాతవార్త :

అనంత అర్బన్ వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకుడు అనంత చంద్రారెడ్డి నిండు నూరేళ్ల కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ సేవా సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ విభాగం జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి పేర్కొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత అర్బన్ మాజీ శాసనసభ్యుడు అనంత వెంకటరామిరెడ్డి సోదరుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు అనంత చంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి, వెంకట్ రాముడు, షేక్ షా వలి, షాషావలి, అక్కమ్మ, జయమ్మ, సిమ్మి, తదితరులు పాల్గొన్నారు.

శింగనమలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ.

శింగనమల డిసెంబర్ 01 ప్రభాతవార్త ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచనల మేరకు, సోమవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. మరియు రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి మనసుతో ఒకటవ తేదీఉదయం 7 గంటలకే పింఛన్లు పంపిణీ చేయడం గొప్ప విషయమని. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు

సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ అనారోగ్యంతో మృతి

కాలవ రమణ

రవణ మృతదేహం వద్ద ఆయన సతీ మణి రాజేశ్వరి, కుమార్తె జాహ్నవి

వివిధ పత్రికల్లో పనిచేసే పాత్రికేయులు, స్నేహితులు బంధువులు ఆసుపత్రి వద్దకు వచ్చిన దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త బ్యూరో)

సీనియర్ జర్నలిస్టు కాలువ వెంకటరమణ(53) తీవ్ర అనారోగ్యంతో కిడ్నీ, లివర్ ,ఇతర ఆరోగ్య సమస్యలతో గత కొద్ది ఏళ్లుగా ఇబ్బంది పడుతూ సోమవారం కన్నుమూశారు. అనంతపురంలోని దివ్యశ్రీ హాస్పిటల్ లో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డారు. కాలువ రమణకు భార్య రాజేశ్వరి, కుమార్తె జాహ్నవి ఉన్నారు. రమణ వృత్తితో భార్య రాజేశ్వరి, తల్లి నాగలక్ష్మి , కుమార్తె జాహ్నవి కన్నీరు మున్నీరుగా ఏడవడం కనిపించింది.

రమణ కుమార్తె జాహ్నవి అనంతపురంలో ఓ ప్రైవేట్ కాలే జీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువు తోంది. కాగా అనంతపురం లో వార్త, సూర్య తదితర దినపత్రికల్లో పాత్రికే యునిగా ఎక్కువ కాలం పనిచే శారు. రమణ మృతి చెందాడని తెలుసుకొని వివిధ పత్రికల్లో , చానల్స్ లో పనిచేసే పాత్రికేయులు ఎక్కువమంది సోమవారం ఉదయం ఆసు పత్రి వద్దకు వెళ్లి రమణ మృతదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కాలువ రమణ సతీమణి రాజేశ్వరి మాట్లాడుతూ తన కూతురూ జాహ్నవిని కలెక్టర్ గా చేస్తానని తన భర్త రమణ ఎప్పుడు చెప్పేవారని;అది చూడకుండానే మన నుంచి దూరమ య్యాడని కన్నీటితో చెప్పడం కనిపించింది.

సమాజాన్ని చైతన్యపరిచిన నవయుగ వైతాళికుడు గురజాడ రాచపాలెం చంద్రశేఖర్

మాట్లాడుతున్న రిటైర్డ్ ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక నాయకురాలు డాక్టర్ ప్రసూన

అనంతపురం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త బ్యూరో)

సమాజంలో పేరుకుపోయిన కుల,మత మూఢనమ్మకాల చాందసవాదాలను నిర్మూలించకపోతే భావితరాలకు భవిష్యత్తు ఉండదని,సమాజాన్ని హెచ్చరించిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కళాశాలలో గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆనాడు గురజాడ లాంటి ఎందరో మహానుభావులు దేశంలో పేరుకుపోయిన మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయకపోతే ఈరోజు పరిస్థితులు ఇలా ఉండేవి కావని అన్నారు. సమాజం చైతన్యవంతం కావాలంటే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని అదే మనం గురజాడకు అర్పించే ఘన నివాళులు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.పుత్తడి బొమ్మ పూర్ణిమ నవలతో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను చక్కగా వివరించిన వ్యక్తి గురజాడ అప్పారావు అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి. ప్రసూన అన్నారు.స్త్రీలకు సమాన హక్కులు కల్పించడం అంటే పురుషులతోపాటు సమానమైన అవకాశాలు కల్పించడం అని ఆమె తెలిపారు. మతముల న్నియు మాసిపోవును జ్ఞానముక్కటే నిలిచి వెలుగునని చెప్పి మనుషుల మధ్య సమానత్వాన్ని గుర జాడ చాటారని ఆమె ఈ సందర్భంగా తెలి యజే శారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, అధ్యా పకులు అంకే శ్రీని వాస్ హేమ మాలిని,జెవివి నాయకులు ప్రసాద్ రెడ్డి, తిరుపాల్,రామిరెడ్డి, లక్ష్మీ నారా యణ, మన్సూర్,మున్నా, రాజేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ అందరి భాధ్యత : డి యం ఎచ్ ఓ.డా ఈ బి దేవి

ఎయిడ్స్ నియంత్రణ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ.బి.దేవి

అనంతపురం వైద్యం డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి సప్తగిరి సర్కిల్ వరకు భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీ ఎన్ రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి నియంత్రణ కు జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఈరోజు అవగాహన ర్యాలీ ద్వారా యువతలో హెచ్ఐవి పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కాలేజీలు, స్కూళ్ళలో అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థులకు పెయింటింగ్, పోస్టర్ మేకింగ్ వంటి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అనంతపురం సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డెమో నాగరాజు, ఎచ్ ఈ ఈ ఓ త్యాగరాజు,డిప్యూటీ హెచ్. ఈ.ఓ. గంగాధర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, అనంత నెట్వర్క్ వీరాంజనేయులు, రామకృష్ణా రెడ్డి వారి సిబ్బంది, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ గిరిధర్, ప్రోగ్రాం అధికారి విష్ణుప్రియ, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ కిష్టప్ప వారి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం సిబ్బంది, ఏ ఆర్ టి కేంద్రం వైద్యాధికారులు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం, ప్రతిజ్ఞ తో ముగిసింది. అనంతరం వైద్య, ఆరో గ్య శాఖ కార్యాలయంలో జరి గిన సమావేశంలో జిల్లాలో హెచ్.ఐ.వి నియంత్రణకు కృషి చేసిన అనం తపురం ఐసిటిసి, ఏ.ఆర్.టి. లింక్ ఏ.ఆర్.టి, ప్రశంసా పత్రాలు, మెమెంటో లు అందజేశారు.

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే - అభివృద్ధే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

- ఆపార్టీ రూరల్ వైస్‌కన్వీనర్ నీలూరు హరినాథ్‌రెడ్డి

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసీపీ నాయకులు.

పామిడి, డిసెంబర్ 01 ప్రభాతవార్త

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతారని ఆపార్టీ రూరల్ వైస్‌కనీన్వనర్ హరినాథ్‌రెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతీరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రామరాజుపల్లి, నీలూరు, గజరాంపల్లి, ఎదురూ రు గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరశిస్తూ ఆపార్టీ శ్రేణులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈసందర్భంగా హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అభివృద్ధే వైసీపీ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో రూ.వేల కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రారంభించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్డీఏ కూటమి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి రూ.కోట్లను దండు కోవాలని చూస్తున్నారని వీరి ఆగడాలను అడ్డుకునేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో అనుంపల్లి, రామరాజుపల్లి సర్పంచులు నారాయణస్వామి, ముత్యాలరెడ్డి, నాయకులు చంద్రశే ఖర్‌రెడ్డి, ఆదినారాయణ, శివారెడ్డి, అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

మేమింతే..మా పద్ధతి మారదు - గ్రీవెన్స్‌కు అధికారులు డుమ్మా...?

గ్రీవెన్స్‌లో పాల్గొన్న తహశీల్దార్,ఎంపిడిఓ

ఆత్మకూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు గ్రీవెన్స్‌డేకు వస్తారు.అన్ని శాఖల అధికారులు ఆరోజు ఒకేచోట అందుబాటులో ఉంటా రని,తమ సమస్య పరిష్కారమవుతుందని ఆశతో వెళతారు. తీరా మండలానికి పోయిన తర్వాత వేళకు కొంతమంది అధికారులు రారు, కొంతమంది గైర్హాజరుతారు.ప్రతి సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వ హించాలని ఆదేశాలు ఉన్న,అధికారులు మాత్రం గ్రీవెన్స్‌డేకు అలస్యంగా రావ డం, దుమ్మాకొట్టడం,కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తూ,వాళ్ల ఇష్టం వచ్చిన సమయానికి వచ్చి అటెండెన్స్ రిజిస్టర్‌లో హాజరైనట్లు సంతకం పెట్టి వెళ్లిపోతున్నారు.

సమస్యపై వచ్చిన ప్రజలు తమ సమస్యను తెలుపుటకు అధికారుల వద్దకు వస్తే ఇప్పుడే ఫీల్డ్ విజిట్ వెళ్లాడని చెప్పుతున్నారని,ఇది ఒక సాకుగా చూపుతున్నారని స్థానికులు అధికారులుపై మండిప డుతున్నారు. అధికారులకు ఆర్జీ ఇద్దామంటే ఆ శాఖల అధికారులు కనపడకపోవడంతో నిరాశతో అర్జీదారులు వెనకు తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది .సోమ వారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్‌డేలో ఉన్నతాధికారుల నిర్దేచించిన సమయం వరకు తహశీల్దార్ లక్ష్మీనాయక్, ఎంపిడిఓ లక్ష్మీనరసింహలు మాత్రమే గ్రీవెన్స్‌లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతున్నారని గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రజలు తెలిపారు. మిగిలిన మండల అధికారులు మాత్రం చుట్టపుచూపుగా వచ్చివెళ్లడంతో అధికారుల తీరు పట్ల స్థానికులు విస్మయం వ్యక్తంచేస్తు న్నారు. వారంలో ఒక్క రోజే జరిగే గ్రీవెన్స్‌డేకి అధికా రులు సమయ పాలన పాటించకపోతే వీరు ప్రతిరోజు విధి నిర్వహణలో ఎలా నిర్వహిస్తున్నారో ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు .గ్రీవెన్స్‌లో ప్రతి మండల అధికారి ప్రభుత్వం కేటాయించి న సమయం వరకు ఉండే విధంగా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర ముతువలీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ 62వ పుట్టినరోజు వేడుకలను స్నేహితులు, అభిమానులు మధ్య ఘనంగా జరుగుతున్న దృశ్యాలు

అనంతపురం వైసీపీ నాయకుడు అనంత చంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్న దృశ్యాలు

ఘనంగా గీతా జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ పీజీ కళాశాలలో సోమవారం "సంస్కృత శాఖ"గీతా జయంతిని ఘనంగా నిర్వహించింది. కళాశాల వైస్ చైర్మన్ చక్రధర్ రెడ్డి పాల్గొని కృష్ణ పరమాత్మ చిత్ర పటానికి పుష్పమాలను సమర్పించి, దీప ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాభారత ఇతిహాసం లో నున్న భగవద్గీత దేవుని పాట అని అర్థం. ఇది జ్ఞానానికి శాశ్వతమైన నిధిగా ప్రతిధ్వనిస్తుంది. కేవలం మత పరమైన గ్రంథం కంటే ఇది జీవితం, కర్తవ్యం మరియు విముక్తి మార్గంలో లోతైన అంతర్దృష్టులలో అల్లిన తాత్విక వస్త్రం .కర్తవ్యనిర్వహణలో భాగంగా ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకు సమాధానంగా నేటి ఆధునిక యుగంలోనూ భగవద్గీత ప్రమాణంగా నిలుస్తోందన్నారు. తరువాత ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ...., కురుక్షేత్ర యుద్ధభూమిలో అర్జునుడు నైతిక సందిగ్ధతను ఎదుర్కొంటాడు. తన కుటుంబ కర్తవ్యాన్ని నెరవేర్చడం, మరియు రక్తపాతం యుద్ధాన్ని నివారించడం, మద్య నలిగిపోయి మార్గదర్శకత్వం కోసం తన రథసారథి శ్రీ కృష్ణుని ఆశ్రయిస్తాడు. దైవిక అవతారమైన కృష్ణుడు ప్రబోధించిన దే భగవద్గీత అన్నారు.తర్వాత సంస్కృతశాఖాధ్యక్షులైన డాక్టర్ అంకె ఆదెప్ప మాట్లాడుతూ "మానవజాతికి దివ్య మార్గాన్ని చూపే పవిత్ర గ్రంథం.భగవద్గీత అని, గీతా జయంతి మానవజాతి చరిత్రలో అత్యంత గొప్ప రోజులలో ఒకటని, దాదాపు ఆరు వేల సంవత్సరాల క్రితం ఆరోజున మానవ నాగరికత యొక్క అవకాశాన్ని ప్రకాశవంతం చేసిన అద్భుతమైన కాంతి వెలుగు.ఆమెరుపు అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రకాశం.కురుక్షేత్ర యుద్ధభూమిలో భగవంతుడు స్వయంగా ఇచ్చిన భగవద్గీత సందేశం క్షణికావేశంలో ఆరిపోయే సాధారణ కాంతి వెలుగులు మాదిరిగా కాకుండా ఆ చిరస్మరణీయమైన రోజుయెక్క ఈ అద్భుతమైన వెలుగు శతాబ్దాలుగా ప్రకాశిస్తూనే ఉంది . ఇప్పటికీ మానవత్వం పరిపూర్ణం తనవైపు పయనించే మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీ నాథ ,వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీ నివాసులు, . తెలుగు శాఖాధ్యక్షులు డా. మురళీ ధర్ ,.అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

సిపిఐ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 11వ తేదీన అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో చేపడుతున్న సిపిఐ శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నగర సమితి కార్యదర్శి ఎన్.శ్రీ రాములు, సహాయ కార్యదర్శి బి.రమణ తెలిపారు. సోమవారం పాతూరులో పోరాట నిధి పేరుతో (మాస్‌క్యాపెన్) కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం బ్రిటిష్ వారితో పోట్లాడి స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణం త్యాగ చేసిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి ఉందన్నారు. దున్నే వాడికి భూమి కావాలని నినదించి భూములను పేదలకు పంపిని చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన పార్టీ సిపిఐ అన్నారు. జిల్లా కరువును పారద్రోలా లని ప్రజలను ఆదుకోవడానికి గంజి కేంద్రాలు నడిపిందని భూస్వాములకు, ఫ్యాక్షన్‌కు వ్యతిరేకంగా పోరాటం సాగించిందన్నారు. శత వార్షికోత్సవ

04ATP01_04ATP01.qxd 01-12-2025 PM 11:43 Page 1

ప్రాథమిక పాఠశాలో సమస్యలను ఆరా తీసిన మంత్రి సవిత

పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పాఠశాల సిబ్బంది

సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి సవిత

రొద్దం. డిసెంబర్ 1 ప్రభాత వార్త.

మండల పరిధిలోని సానిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు సమస్యలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆరా తీసింది పాఠశాల సిబ్బంది పలు సమస్యలను మంత్రి సవిత దృష్టికి తీసుకుపోగా అదనపు తరగతుల గదులు అసంపూర్తిగా ఉన్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టి భవనాలను విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు అంతే కాకుండా విద్యార్థులతో మాటమంతి కలుపుతూ భోజనాలు ఎలా ఉన్నాయి ఉపాధ్యాయులు టైం కి వస్తున్నారా లేదా విద్య బోధన మంచిగా ఉందా అని అడగడంతో విద్యార్థులు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కటి చాలా బాగున్నాయి అని తెలియజేశారు కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు ట్రైలర్ ఆంజనేయులు వెంకటేశులు అశ్వత్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

నూతన వితంతువు పెన్షన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

పెన్షన్లను పంచుతున్న ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్,

డిసెంబర్ 1 ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వితంతువులకు పెన్షన్లు అందిస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు. సోమవారం మడకశిర మండల పరిధిలోని గౌడన హళ్లి, అమిదాల గొంది, భక్తరపల్లి, జిల్లెడ గుంట తదితర గ్రామాలలో వృద్ధులకు, వితంతువులకు నూతనంగా 61 మందికి మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్లను ఎమ్మెల్యే రాజు, సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: గతంలో భర్త మృతి చెందిన తర్వాత పింఛన్లు అందించడం జరిగేది కాదని అయితే నేడు కూటమి ప్రభుత్వం లో భర్త చనిపోయిన నెలరోజుల తర్వాత వెంటనే లబ్ధి దారులకు పెన్షన్ లను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్,వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల పట్టణ కన్వీనర్లు నాగరాజు,,అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మండల పూజ

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజ లందుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం డిసెంబర్01 ప్రభాతవార్త

నగరంలోని హెచ్.ఎల్.సి కాలనీ సమీపంలో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయంలో సోమవారం సాయంత్రం మండల పూజ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త, గురుస్వామి లింగమయ్య స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. పూజ ప్రారంభం నుంచి చివరి వరకు ఎమ్మెల్యే అయ్యప్ప సేవలో గడిపారు. అయ్యప్ప స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో మండల పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారన్నారు. అయ్యప్ప సేవలో పాల్గొనడం ఎంతో మానసిక ఆనందాన్నిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెన్షన్ పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

బుక్కరాయసముద్రం డిశంబర్ 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో 1వ తేది పెన్షన్ వస్తోంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని పెన్షన్ డబ్బులు తమకు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని లబ్దిదారులు సంతృప్తి వ్యక్తంచేశారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు.పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.అనంతరం పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలలోక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత,తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి,ఎంపీడీఓ సాల్మన్,డిప్యూటీ ఎంపీడీఓ సదాశివా, టిడిపి నాయకులు ఓబులపతి,స్థానిక నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

.కల్లూరులో వరి పంట కోత ప్రయోగం

గార్లదిన్నె డిసెంబర్ 01ప్రభాతవార్త: స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి అంచనాల కోసం సాధారణ పంట కోత ప్రయోగాల భాగంగా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో వరి పంటకు సంబంధించి పంట కోత ప్రయోగాన్ని జిల్లా అర్థ గణాంక అధికారి పర్యవేక్షణలో నిర్వహించారు.ఎం.నాగేంద్ర సాగుచేసిన పొలంలో నిర్వహించిన మొదటి ప్రయోగంలో 10.200 కిలోల వరి దిగుబ డి లభించింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ సహాయకు రా లు శ్వేత, గ్రామ రెవెన్యూ సహాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

కొప్పలకొండలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.

.పేదలకు భరోసా కల్పించేలా పింఛన్లు.. ఏడీసీసీబి చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి

కొప్పలకొండలో దివ్యాంగుడికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం..

.గార్లదిన్నెడిసెంబర్ 01ప్రభాత వార్త: శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలోని కొప్పల కొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఉమ్మడి అనంత పురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు.పేదలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం పింఛన్ల పంపిణీని ఇంటి వద్దకే చేరుస్తోందని కేశవరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, మండల నాయకులు, కొప్పలకొండ గ్రామ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు...

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

-రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ - ఉరవకొండ ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

వివిధ గ్రామాల నుండి వచ్చిన వారితో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవ కొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. అంతకు మునుపు వివిధ గ్రామాల నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశమై సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా అవసరమై చర్యలు తీసుకోవడం జరుగుతోం దన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమ స్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

ఉత్తమ సేవా ప్రశంస పత్రాలను అందజేస్తున్న డీఎంహెచ్ఓ

- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న జిల్లా అధికారులు

- హెచ్ఐవి పై యువత అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

హెచ్ఐవి అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 1 ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో హెచ్ఐవి పై యువత అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం భారీ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, పోలీసు సూపరిండెండెంట్ సతీష్ కుమార్ , పురపాలక చైర్మన్ ఓబులపతి సంయుక్తంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని సత్యమ్మ దేవాలయం నుంచి ప్రారంభమై ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మానవహారం మరియు ప్రతిజ్ఞతో ముగి సింది.ఈ ర్యాలీలో అధికారులు, అనధికారులు స్వచ్ఛంద సంస్థలు కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పుర ప్రజలు దాదాపు 2వేల మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ యువత హెచ్ఐవి మీద అప్రమత్తంగా ఉండాలని, హెచ్ఐవి పై పూర్తి అవగాహన కలిగి ఉండాల న్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెచ్ఐవి కలిగిన వ్యక్తులని ఆదరించాలని మనలో ఒకరిగా చూడాలని తెలియజేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి పై పాఠశాలలు, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించి నందుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థాయి అవార్డు వచ్చిందని మొత్తం ఏడు రాష్ట్రస్థాయి అవార్డులు ఉమ్మడి అనంతపురం జిల్లాకు వచ్చాయని తెలియ జేశారు.జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హెచ్ఐవి తగ్గుముఖం పడుతోందని దీనికి వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం వల్ల ఇది సాధ్యమైం దని తెలియజేశారు.ఈ ర్యాలీలో ఆర్డిఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్, జిల్లా సూపర్వైజర్ జి వి రమణ, మిస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ ఈవీ రమణ,జిల్లా ఇమ్మైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిపిఎంఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్ సునీల్ కుమార్, డెమో రామలక్ష్మి,అనంత నెట్వర్క్ రామాంజనేయులు మరియు వారి సిబ్బంది, జన జాగృతి పెనుగొండ ఆంజ నేయులు వారి సిబ్బంది, శక్తి మైత్రి మహిళా మండలి నవీన్ కుమార్ మరి యు వాళ్ళ సిబ్బంది, జన జాగృతి కదిరి సిబ్బంది, ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, లింక్ వర్కర్స్ వెంకట్ మరియు వారి సిబ్బంది, వి ఎం ఎం సిబ్బంది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మంగళకర విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు, సాంస్కృతి విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు, శ్రీ విజ్ఞాన్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బుక్కపట్నం విద్యార్థిలు, పత్తి ఐటిఐ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, శ్రీ సత్య సాయి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, బీడుపల్లి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, చిన్నంపల్లి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఎన్ ఎన్ సి సి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు వైద్య సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బం ది మొదలగువారు పాల్గొన్నారు.ఈ ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశం మందిరంలో హెచ్ఐవి పై జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలకు ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందజేశారు. దాతల సహాయంతో సేకరించిన పౌష్టికాహారాన్ని డిఎంహెచ్వో చేతుల మీదుగా చిన్నారులకు దాదాపు 30 మందికి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఐవి పై వివక్ష ని రూ పుమాపడానికి హెచ్ఐవి కలిగిన పిల్లలు పెద్దల తో జిల్లా అధికారులు సహ పంక్తి భోజనము చేశారు. ఈ సహపంతి భోజన కార్యక్రమంలో డిఎం హెచ్వో,డిసిహెచ్ఎస్, జిల్లా ఎడిషన్ నియంత్రణ అధికారిని, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్లు అనంత నెట్వర్క్ రామాంజనేయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమృత హెల్త్ స్కీమ్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

అమృత హెల్త్ స్కీమ్ కార్డులు ప్రదర్శిస్తున్న కలెక్టర్

అమృత హెల్త్ స్కీమ్ కార్డులు ప్రదర్శిస్తున్న కలెక్టర్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా ప్రవేశపెట్టిన అమృత హెల్త్ స్కీమ్ ద్వారా జిల్లాలోని ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో ఉన్న వృద్ధులు మరియు అనాథ శిశువులకు ఉచిత వైద్య చికిత్సలు అందించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ పేర్కొ న్నారు.ఈ పథకం అమలులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రిజిస్టర్డ్ అనాథ శరణాలయాలు మరియు వృద్ధుల ఆశ్రమాలకు చెందిన అనాథలు 55 మంది, వృద్ధులు 117 మంది మొత్తం 172 మంది లబ్ధిదారులకు అమృత హెల్త్ స్కీమ్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమృత హెల్త్ స్కీమ్ కార్డు కలిగిన లబ్ధిదారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎం పానల్డ్ హాస్పిటల్స్ లో ఎన్.టి.ఆర్ వైద్యసేవ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు మొదటినుండి చివరి వరకు పూర్తి ఉచితంగా నగదు రహిత వైద్య సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా సంవత్సరానికి 25,00,000 రూపా యలు బీమా కవరేజీ కల్పిం చడం జరుగుతుందని, అలాగే పథకం ద్వారా 31 స్పెషాలిటీ కేటగిరీలలో 3,257 గుర్తించబడిన వ్యాధులకు చికిత్సలు అందించబడును. మరియు 138. గుర్తించిన వ్యాధులకు ఒక సంవత్సరము పాటు పూర్తి ఉచితంగా మందులు ఫాలోప్ అందించబడునని వివరించారు.సమాజంలోని అనాథ లకు, ఓల్డ్ ఏజ్ హోమిల్లోఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఉన్న వృద్ధులకు ఆరోగ్య రక్షణను చేర వేసే మహత్తర సంకల్పంతో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ఆరోగ్య శాఖ కు, మరియు వైద్య సేవలలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం మోర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, డిఎం హెచ్ఓ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు ఆపడం లేదు

ఒకటవ తేదీ ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది..

పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత..

పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్, 01(ప్రభాతవార్త)

రాష్ట్రం ఆర్థికంగా ఎంత కష్టాల్లో ఉన్నప్పటికీ ఒకటవ తేదీ, రాగానే ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఏపీ తప్ప ఎక్కడా లేదని రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు, సోమవారం, చెన్నేకొత్తపల్లి మండలం దామాజిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను, ఎమ్మెల్యే పరిటాల సునీత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా,ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేస్తూ వారి స్పందన అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడి సంక్షేమ పథకాలు ఏవి అందుతున్నాయి,ఇంటి వద్దకే వచ్చి అందజేస్తున్నారా లేదా వంటి అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకటవ తేదీ వచ్చిందంటే పింఛన్ దారుల ఇంటిలో వద్ద ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు, ఒక ముఖ్యమంత్రి నేరుగా పేదవాడి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్నారంటే.. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటన్నది అర్థం చేసుకోవచ్చన్నారు, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. దీంతోపాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల నిత్యం బస్సుల్లో ప్రయాణిస్తున్న ఒక్కో మహిళకు 3వేల రూపాయలు ఆదా అవుతోందన్నారు. దీనిపై ఎక్కడ చూసినా మంచి స్పందన కనిపి స్తోందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం కింద 14 వేల రూపాయల సాయం, రైతులకు అందిందన్నారు. మరో 6వేల రూపాయలు రైతులకు త్వర లోనే అందజేస్తామన్నారు. రంజాన్ కు ముందే ఒక్కో మసీదుకు లక్షా 82వేల రూపాయలు.. ఈ ప్రభుత్వ అందించిందన్నారు. గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. త్వరలో ఆ పనులు చేపడుతామన్నారు. ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని.. ఇందుకోసం స్థల సేకరణ చేయాలని.. రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, ఎల్ నారాయణ చౌదరి, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, హరినాథ్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, అంకె అమరేంద్ర పాల్గొన్నారు.

జగన్ మరోసారి సీఎం అయి ఉంటే ప్రజల్ని కూడా తాకట్టు పెట్టే వాడు

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

రాజీవ్ కాలనీ పంచాయతీలో పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,డిసెంబర్ 01 ప్రభాతవార్త: జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయి ఉండి ఉంటే ప్రజల్ని కూడా తాకట్టు పెట్టేవాడని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి బీజేపీ, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు. రాజీవ్ కాలనీ పంచాయతీలోని మరాఠీ కాలనీ, 16 డివిజన్ లోని బాబా నగర్, 38వ డివిజన్ కొవ్వూరు నగర్ లలో పింఛన్ల పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి.. వారి స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని.. తాము అధికారంలోకి వచ్చాక ఒక్క సంతకం తోనే వెయ్యి రూపాయలు పింఛన్ పెంచినట్టు చెప్పారు. అలాగే కీలకమైన ఐదు హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవతో పాటు అనేక హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం అభివృద్ధి దిశగా పయనిస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి పెట్టుబడులు రాక ఉద్యోగాలు లేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. గతంలో విశాఖపట్నంలో తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను కూడా జగన్ రెడ్డి తాకట్టు పెట్టారన్నా రు. మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయి ఉంటే.. ప్రజల్ని కూడా ఎక్కడో ఒక చోట తాకట్టు పెట్టే వారన్నారు. ఇటీవల నిర్వహించిన విశాఖలో నిర్వహించిన సమ్మిట్ లో 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని.. 16 లక్షల 32వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ హాయంలో ఒక ఎంపీ కియా పరిశ్రమను బెదిరించి తమ వారందరికీ వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. దాని వల్ల ఈ కార్యక్రమాలలో కమిషనర్ బాలస్వామి, ఎంపీడీవో దివాకర్, మాంసా భివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు గాజుల ఆదెన్న, కొండవీటి భావన, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలిత్ కుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వచంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనర సింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్, బొమ్మినేని శివ, బెస్త పవన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర నాయకు డు కొండవీటి సుధాకర్ నాయుడు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు లింగమయ్య స్వామి, డాక్టర్ హరి, రియాజ్, కేశవ నాయుడు, బెస్త అంజి, బాబు, నరేంద్ర చౌదరి, దాడి మల్లికార్జున, ఇస్మాయిల్, ఓంకార్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, కంటాదేవి, వడ్డే భవాని, శోభ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలో నగర రూపురేఖలు మారుతాయి

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

రోడ్డు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కమిషనర్ తదితరులు

అనంతపురం, డిసెంబరు 01 ప్రభాతవార్త

రాబోయే ఏడాది కాలంలో నగర రూపురేఖలు మారబోతున్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. 38వ డివిజన్ లోని విద్యారణ్య పాఠశాల వద్ద రూ.39లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. 27వ డివిజన్ అశోక్ నగర్ లో చాలా ఏళ్లుగా పెండింగ్ ఉన్న బీటీ రోడ్డు పూర్తి చేశారు. రూ. 70లక్షలతో నిర్మించిన ఈ రోడ్డును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత ఐదేళ్లలో రోడ్లు, డ్రైనేజీలను పట్టించుకోకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అశోక్ నగర్ మెయిన్ రోడ్డు చాలా రోజు లుగా పెండ